మెరుపుల మరకలు

శ్రీత్రిపురనేని గోపీచంద్

"ఎలా నేను అంగీకరించేస్తాను' అన్నాడు చక్రవర్తి. తను అనుకొని కూర్చున్న ఉషారాణిని చేతల్లో ఇంకా దగ్గరకు తీసుకుంటూ. "మళ్లీ ఎప్పుడొస్తావు?" అని అడిగింది ఉషారాణి.

"నాలుగురోజులు పడుతుంది."

ఉషారాణి ఏదో ఆలోచిస్తూ కూర్చుంది. తనను నాలుగు రోజులు విడిచి వెళ్ళవలసి వచ్చినందుకు విచారపడుతూ వుందనుకున్నాడు చక్రవర్తి.

నిజమే, ఆమెను విడిచి నాలుగురోజులు వుండటం శక్తికి కష్టంగానే వున్నది. వారిద్దరి మనస్సులూ తేనెపట్టులే కలిసిన్నే. మనస్సులు కలిసినప్పటి నుంచీ, వారు ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట, ఏదో ఒక వేళలో కలుసుకుంటూనే వున్నారు. అలా కలుసుకోని రోజు అనేది ఒకటి వుంటే, ఆరోజు అపారం ముట్టబుద్ధయ్యేది కాదు. చక్రవర్తికి కాదు చక్రవర్తికి. స్త్రీ గుడక చెప్పుకునేది కాదుగాని, అలువంటి పరిస్థితుల్లో, తనకంటే ఆమె ఎక్కువ బాధపడుతూ వుండేదని, అతను అనుకునేవాడు. అలాగే కనుపించేది కూడాను.

"నువ్వేమీ అనుకోకు ఉషా! వెళ్ళకుండా వుండాలని నేను చాలా ప్రయత్నించాను. కాని తప్పనిసరి అయింది. మాట పరుగుకు వాలుగు రోజులు అన్నాను. గాని ఇంకా ముందే రావటానికి ప్రయత్నిస్తాను" అన్నాడు.

"వెళ్ళు వ్యక్తి! పనివార్తి చేసుకొని రా. నాకోసమని పనిమధ్యలో విడిచిపెట్టి రావద్దు! జీవితానికి అవి అవసరమే గదా! ఆ నాలుగు రోజులూ నేను ఏదన్నా చదువుకుంటూ కాలక్షేపం చేస్తాను, వీలైతే ఎక్కువగా వ్రాస్తూ వుంటాను" అన్నాడు.

ఆమె పైకి అలా అన్నప్పటికీ లోపల ఎంత బాధపడుతూ వుందో చక్రవర్తి తెలిస్తే కుంగిపోయేవాడు. ఆమె స్వభావం అత్యద్భుతమైనది. తనను ఎంత ప్రేమించినా, ఆ ప్రేమను సంయమంలో తాను నిర్వర్తించవలసిన బాధ్యతలకు అడ్డు రానీయదు. సామాన్యులు పనులన్నీ యథాప్రకారం జరిగి పోవలసిందే. ప్రేమనెపంలో అసలేమీ చెడరలాగాని వీలుకేదు. అందుకు అవసరం అయితే తాను బాధపడుతుంది. అదీ ఆమె ప్రత్యేకత.

చక్రవర్తి ఆమెను కౌగిలిలో కి తీసుకొని, పెదవులమీద ముద్దు పెట్టుకొని వ్రేళ్ళతో ఆమె గడ్డం పట్టుకొని ముఖాన్ని కొద్దిగా పైకి ఎత్తి, కుడివైపు చెవిలోకి తొంగి చూచి, నొక్కటుగా తన పెదవులతో స్పృశించింది. అలవి శరీరం పులకించింది.

"ఇక నువ్వు వెళ్ళు చక్రవర్తీ. ఉషారాణి. కాని తనకోసం వెళ్ళబుద్ధి పుట్టదు. గాబట్టి పొద్దుకోవలసిన పనులున్నవి నువ్వు. తిరుగుడ వెళ్ళేలోగా ఆ పనులన్నీ చక్కదిద్దుకోవలసివుంటుంది. నావల్లనీ పనులు పాడవటం నాకు ఇష్టంలేదు. మనిద్దరి మధ్యన్నున్న ప్రేమ ఇంతలోనే సమసిపోయేది కాదు!" అన్నది.

"నువ్వు చెప్పింది నిజమే ఉషా! కాని నిన్ను ఒక్కక్షణం విడిచి వుండటం కూడా పెద్ద సమస్యగానే తయారవుతూ వుంది. ఎక్కడ వున్నా నువ్వే జ్ఞాపకం వస్తూ వుంటావు. ఏమిటో నాకూ మనస్సు లగ్నంకావటంలేదు. నేనేం కావ్యాలు?" అన్నాడు చక్రవర్తి.

"అలాగే వుంటుంది మరి. కాని ఎవ్వరి బాధ్యతలకు వారు తక్కగా నిర్వర్తించుకోవాలి గదా! నీవు లేకపోయినా నేను ఎప్పుడూ నిన్ను గురించే ఆలోచిస్తూ వుంటాను. ఎల్లప్పుడూ నీతో నాతో వుంటున్నట్టే వుంటుంది. నీవు ఎక్కడ వున్నామేనూ ఎప్పుడూ నీతోనే వుంటాను. నీవు లేనే మనలను నేను ఎల్లప్పుడూ ప్రత్యక్షమే వుండి సహాయపడుతుంటాను. వెళ్లరా! నన్ను విడిచి వుండలేక పని పూర్తి చేసుకోకుండా రాకు. కాలు కోసం వస్తుంది." అని చిరునవ్వు నవ్వింది ఉషారాణి.

చక్రవర్తి కారెక్కి అటూ ఇటూ తనాడి, [illegible] ఇచ్చిపోయాడు. అందరోజు తప్పకుండా వస్తానన్నాడు. ఏట్టిరావటంతోటే కలుసుకుంటా నన్నాడు.

అతను వెళ్లిపోగానే ఉషారాణి ఒక్క పెద్ద నిట్టూర్పు విడిచింది. వెన్నుడిగా లేచి, అద్దంలో ముఖం చూసుకొని జుట్టు సవరించుకొని, చెదరిన కుంకుమ బొట్టు సరిదిద్దుకుంది. మళ్లీ వచ్చి, సోఫాలో కూర్చుని ప్రక్కనున్న పుస్తకం తీసుకొని పేజీలు తిరుగవేయ్య నారంభించింది.

ఉషారాణి చక్రవర్తులు భార్యాభర్తలు కారు, ప్రేమికులు. ఇద్దరూ వివాహమైన వారే. ఉషారాణి భర్త ఆఫీస్లోనే, అంటే హైదరాబాద్ లోనే ఒకపెద్ద వ్యాపార సంస్థకు మేనేజరు. శక్తి మంతుడని అతనికి మంచిపేరు వుంది. ఉదయం కాస్త్రాగా ఎనిమిది గంటలకల్లా ఆఫీసుకు వెళ్లిపోతాడు. ఉషారాణి ఒంటిగంటకు టిఫిన్ క్యారియర్లో భోజనంపెట్టి ఆఫీసుకి పంపుతుంది. అతను అక్కడే భోజనం చేసుకొని, సాయంకాలం అయిదు గంటలవరకూ పనిచూచుకొని ఇంటికి వస్తాడు. అతను వచ్చేటప్పటికి ముస్తాబై ఉండేది ఉషారాణి. ఇద్దరూ కలసి పిక్చర్కో, సినిమాకో వెళ్లేవారు. అతని పేరు రామానుజం.

రామానుజం మంచివాడు, క్రమశిక్షణకు అలవాటు పడిన మనిషి అతను. ఊరోజువారీ కార్యక్రమానికి ఏమాత్రం భంగం కలుగనిచ్చే వాడు కాడు. అన్నిపనులూ క్రమప్రకారం చేసుకు పోయేవాడు. మంచి స్నేహశీలుడూ కూడాను. అందువల్ల ప్రాపంచికులకు అతనంటే చాలా ఇష్టం. వ్యాపారాభివృద్ధికి సంబంధించిన అన్నిపనులూ అతనికి వదిలి వేసి అతను ఏదివెబితే అది చేస్తూ కూర్చునే వాడు. ఎంతడబ్బు అడిగితే అంతా ఇచ్చేవాడు. రామానుజం కొద్దిరోజుల్లో ఆ వ్యాపారసంస్థలో భాగస్వామి అవుతాడని అందరూ చెప్పుకుంటూ వుండేవారు. వ్యాపార ప్రపంచంలో మంచి భవిష్యత్తు వున్నవాడిగా కీంద లెక్క అతను.

ఈ సంగతులన్నీ ఉషారాణికి తెలుసు. కాని రామానుజంలోవున్న ఈలుగుణాలు ఆమెను ఆకర్షించలానికి బలమైనవి, ఆసంతృప్తికి కారణాలైనవి.

ఉషారాణి నలుగురు మొగపిల్లల తరువాత పుట్టినదనటంవల్ల, అతిగారాబంగా పెరిగినపిల్ల. చిన్నప్పటినుంచీ అల్లరి ఎరిపాలుల్లో పాల్గొనకుండా, ఆట్టే కట్టుబాటులలో చిక్కుకోకుండా పెరిగింది. ఎక్కువ కాలాన్ని నాటకాలూ, సినిమాలు చదవటంలోనూ, సినిమాలు చూడటంలోనూ గడిపింది. పైపెచ్చు పైకి నిండుకుండలా కనుపించినా చాలా ఆవేశం కలిగిన వ్యక్తి గలది. ఏదావేశం చేసుకున్నా అనంతరం భర్తతో ఎంతో కలహాలూ కాలం గడుపుతూ వుండేవారిది. అటువంటి ఆమెకు క్రమపద్ధతిని జీవితం ఎడిపే భర్తవల్ల ఆశాభంగం కలిగింది. ఈ ఆశాభంగం క్రమక్రమేణా అసంతృప్తికి దారితీయటంలో ఆశ్చర్యమేముంది?

అయితే, ఆమె అంటే భర్తకు చాలా ఇష్టం. అందుకే సందేహం లేదు. ఆమెకోసం తన జీవిత విధానాన్ని మార్చుకోటానికి, అతను సిద్ధపడకపోయినా, ఆమెను సుఖపెట్టాలని, ఆమె జీవితాన్ని ఆనందమయం చెయ్యాలని తహతహలాడేవాడు. ఆఫీసునుంచి తిరిగివచ్చి, మళ్లీ ఆఫీసుకు వెళ్లేవరకూ పూర్తిగా ఆమె ఆధీనంలో వుండేవాడు. సినిమాకు వెళ్లాలన్నా క్లబ్బుకి వెళ్లాలన్నా షాపింగ్కి వెళ్లాలన్నా తీసుకువెళ్లేవాడు. అర్థ విషయంలో కూడా చెనుకాడేవాడు కాదు. అయితే మితగా లోజంతా?. . .

మితగా రోజంతా ఆమె ఒంటరిగానే వుండవలసివచ్చేది. అత్తమామలు భర్త స్వగ్రామంలోనే వుండటంవల్ల తాను ఒంటరిగా ఉండక తప్పలేదు. ఏమీ తోచేదికాదు. ఏదో ఒక పుస్తకం తీసుకు వేస్తూ వుండేది. పుస్తకాలు చదువుతున్న కొద్దీ మనస్సు పరిపరివిధాల పోతూ వుండేది. ఏవరికి ఏకాంతజీవితం కష్టం అయి భర్త ఆఫీసుకు వెళ్లినంతరువాత, ఏ స్నేహితురాండ్రనూ మాటివాడటానికి వెళ్ళి, కాలక్షేపం చేస్తూ వుండేది. నెమ్మదినెమ్మదిగా స్నేహితురాండ్రనూ, వీలైతే వాళ్ల భర్తలనూ ఇంటికి పిలిచి పార్టీలిస్తూ వుండేది. స్నేహితురాండ్రు తిరిగి ఇచ్చే పార్టీలకు వెళ్లేస్తూ వుండేది. ఇవన్నీ భర్తకు తెలియకుండా చేసేది కాదు. ఇవ్వాళ ఫలానా వారి ఇంటికి వెళ్తున్నాననేది! ఇవ్వాళ ఫలానావారిని పిలుస్తున్నానేది. అతను 'ఔను' అనేవాడు. తను లేనప్పుడు తన భార్యకు కాస్త సత్కారాలన్నీ ఏం అవుతుంది గదా 'పిండిదే' అనే భావంలో వుండేవాడు అతను.

చక్రవర్తి ఆ ఎట్టణంలో వున్న దిన పత్రికలో సబ్ ఎడిటర్గా పనిచేస్తున్నాడు. మంచి ఉత్సాహవంతుడు. ఉషారాణికి అతని భార్యతో ఒక పేరంటంలోనూ, అతనితో ఒక పార్టీలోనూ పరిచయం అయింది. పిదపు ఒకరోజు భార్యాభర్తలిద్దరినీ తన ఇంటికి టీకి పిలిచింది. ఆ భార్యాభర్త లిద్దరూ చాలా అన్యోన్యంగా వుండేవారు. ఆమె నడిస్తే ఎక్కడ అరిగిపోతుందో అన్నంత జాగ్రత్తగా వుండేవాడు చక్రవర్తి. చక్రవర్తిలోవున్న ఆ ఆరాధనాశక్తి ఆమెను ఆకర్షించింది. అప్పటినుంచీ అతనితో పరిచయం వృద్ధిచేసుకుంది. అపరిచయం ప్రేమగా మారలానికి ఎక్కువ రోజులు పట్టలేదు. ఇవ్వడతను ఆమెను విడిచిపెట్టి వుండలేడు. కాని ఆమెకు అతనిపట్ల త్వరలోనే విసుగు పుట్టింది. కాని ఆవిసుగును అతనికి కనబడనీయకుండా కాలంగడుపటం నేర్చుకుంది.

ఆమెకు అంత త్వరలో విసుగుపుట్టటానికి అతను ఎల్లప్పుడూ తనను అంటి పెట్టుకొని వుండటం ఒక కారణం. అటు భర్త ఆఫీసుకు వెళ్లివెళ్లడంతోనే వచ్చేవాడు. ఒక్కొక్కసారి అతను వచ్చేటప్పటికి భర్త ఇంకా ఆఫీసుకు వెళ్లేవాడు కాదు. అతను అక్కడ వుండగానే భర్త ఆఫీసుకు వెళ్లవలసి వచ్చేది. తనదికి స్థితి ఆమెకు చాలా ఇబ్బంది కలిగించేది. ఆ క్షణం భర్త తమను అనుమానించకపోయినా, ఎప్పుడో ఒకప్పుడు జరుగుతుంటే సంఘటనలు గాలిపోసుకుని, కూపాలు రచించి అతని మనస్సును కలవరపెట్టకపోనని ఆమె భయం! పోనీ, కాపేరు కూర్చున్న వెళ్లేవాడా అంటే అదీలేదు. ఆఫీసుకువెళ్లి మళ్లీ మధ్య మధ్యే వచ్చిపోతూం వుండేవాడు. ఒక్కొక్కసారి భర్త ఆఫీసునుంచి ఎప్పటికో వచ్చేవాడు కాదు. అతనివల్ల తనెక్కడికీ వెళ్లటానికి వీలుండేదికాదు. ఎప్పుడో ధైర్యంచేసి తన ఇంటికి ఆహ్వానించటానికి వీలుండేది కాదు. పైగా ఎవ్వరు ఎప్పుడు వచ్చి, తామిద్దరూ ఒంటరిగా వుండటం చూస్తారో అని భయంగా వుండేది.

ఈ పరిస్థితుల్లో ఒకనాడు చీరెలు కొనాలనే ఆత్రుత ఆమెకు అతనితో వెళ్లింది. అక్కడ